జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
18 శుక్రవారం సెప్టెంబర్ 2026 పేజీలు:14





02లో

ప్రజల నమ్మకాన్ని
బలోపేతం చేసేలా పోలీసుల విధులు
నిర్వహించాలి
- ప్రజలకు మరింత సమర్థవంతమైన,
పారదర్శకమైన సేవలు అందించాలి: ఎస్పీ జానకి

# అలంపూర్ నియోజకవర్గానికి
# 24 గంటల నాణ్యమైన విద్యుత్
## అందించాలని విద్యుత్ అధికారులతో చర్చించన
## ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు





ఆలంపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)


జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో విద్యుత్తు కార్యాలయంలో అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు జిల్లా అధికారులు, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్. ఈ తో నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ..ఆలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణంలోని రైతులకు వ్యవసాయ సాగు కోసం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ ద్వారా అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసి అందించాలని అధికారులను కోరారు. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను గుర్తించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గానికి విద్యుత్‌కు సంబంధించిన ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే విజయుడు విద్యుత్ అధికారులతో అన్నారు.దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ ఈ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలను పరిశీలించి, పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయుడు కి సానుకూలంగా హామీ ఇచ్చారు.

# వినాయక నిమజ్జనానికి కృత్రిమ కుంటలను వినియోగించాలి

## - చిన్న, మధ్య తరహా విగ్రహాలను సమీపంలోని కృత్రిమ కుంటల్లోనే నిమజ్జనం చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**





వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, తమకు సమీపంలో ఏర్పాటు చేసిన కృత్రిమ కుంటలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. చిన్న, మధ్య తరహా వినాయక విగ్రహాలను ఆయా కృత్రిమ కుంటల్లోనే నిమజ్జనం చేసి జిల్లా యంత్రాంగం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వెల్లడించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలోని పలు చెరువులు, కుంటల్లో నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థతో పాటు జడ్చర్ల, దేవరకద్ర, భూత్పూర్ మున్సిపాలిటీల పరిధిలో వివిధ ప్రాంతాల్లో కృత్రిమ కుంటలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల కలెక్టర్, ఎస్పీ కలిసి నిమజ్జన కేంద్రాలను పరిశీలించి భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, బారికేడ్లు తదితర ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేసినట్లు కూడా నమోదైంది.

### మహబూబ్‌నగర్ నగరంలో...

మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో అప్పన్నపల్లి సమీపంలోని మయూరి పార్క్ ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు పెద్ద కృత్రిమ కుంటలను ఏర్పాటు చేశారు. అలాగే పంచవటి పాఠశాల సమీపంలోని పార్కు స్థలంలో కూడా కృత్రిమ కుంటను ఏర్పాటు చేశారు.ఐదు అడుగులకు పైగా ఎత్తు ఉన్న పెద్ద గణపతి విగ్రహాలను బైపాస్ రోడ్డు సమీపంలో నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన వాహనాల వద్దకు తీసుకురావాలని అధికారులు సూచించారు. అక్కడి నుంచి పెద్ద విగ్రహాలను ప్రభుత్వ వాహనాల్లో బీచుపల్లికి తరలించి నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ సమీపంలోని చిన్నదర్పల్లి చెరువులోనూ నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు.

### దేవరకద్రలో...

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో స్టేషన్ రోడ్డులోని చర్చి సమీపంలో కృత్రిమ కుంటను ఏర్పాటు చేశారు.జడ్చర్లలో...జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం వద్ద, బీసీ హాస్టల్ వెనుక ఉన్న మూడో వార్డు పార్కులో, 8వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో కృత్రిమ కుంటలను ఏర్పాటు చేశారు.భూత్పూర్‌లో...భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ తండాలో కృత్రిమ కుంటను ఏర్పాటు చేశారు.పర్యావరణ పరిరక్షణకు సహకరించాలిప్రజలు జిల్లా యంత్రాంగం సూచించిన నిబంధనలను పాటిస్తూ తమకు సమీపంలోని నిర్దేశిత కృత్రిమ కుంటల్లోనే చిన్న, మధ్య తరహా విగ్రహాలను నిమజ్జనం చేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. కృత్రిమ కుంటలను వినియోగించడం ద్వారా ప్రధాన నీటి వనరుల్లో కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు.ఇదిలా ఉండగా, నిమజ్జన సమయంలో భద్రతా ఏర్పాట్ల ప్రాధాన్యతను తాజా ఘటనలు కూడా స్పష్టం చేస్తున్నాయి. సెప్టెంబర్ 16న సంగారెడ్డి జిల్లా పెద్ద కంజర్లలో వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువులో ఆరుగురు విద్యార్థులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు.

## ప్రజల నమ్మకాన్ని బలోపేతం చేసేలా పోలీసుల విధులు నిర్వహించాలి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జోగులాంబ జోన్‌ఎ×× డీఐజీ కార్యాలయం, మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు


మొదటిపేజీ తరువాయి

నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, ఆర్‌ఎస్‌ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని దర్శించుకున్న యువజన నాయకులు వడ్డేపల్లి అజయ్ కుమార్

**ఆలంపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

4వ రోజు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినగర్ లోని జీపు డ్రైవర్స్ అసోసియేషన్ యూత్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి అజయ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి పుష్పాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని, వడ్డేపల్లి ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అజయ్ కుమార్ ని సన్మానించారు ఈ సందర్భంగా వినాయక చవితి పర్వదినం ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకి ఆంజనేయులు, నాయకి రవి, నాయకి లోకేష్ వీరేష్ గౌడ్ కూరగాయలు గిద్దయ్య వినాయకుని భక్తబృందం సభ్యులు, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

**మల్దకల్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల,మల్దకల్లులో ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ,భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ,అప్పటి హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో కొనసాగిందన్నారు.హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్య 'ఆపరేషన్ పోలో' 1948 సెప్టెంబర్‌లో జరిగిందని,అనంతరం హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైందని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు తమ హక్కులను పొందుతూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.నేటి విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకొని,ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యత,అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్,శ్రీకాంత్, సుధాకర్,మాధురి, ఇష్తికర్, కమలహాసన్,అధ్యాపకేతర సిబ్బంది హనుమంతు, శ్రీనివాసులు,సుధాకర్,విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా పాలన దినోత్సవం ఘనంగా

**ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 17:**

10వ బెటాలియన్ బీచుపల్లిలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఎం.పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ ఎం.పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ,ప్రజా పాలన దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని, ఈ పర్వదినం దేశ సమైక్యత,ప్రజాస్వామ్య విలువలు మరియు ప్రజా పాలన యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందని అన్నారు.ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అధికారులు,సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం కూడా కొన్ని సంస్థానాలు భారతదేశంలో విలీనం కాకుండా ప్రత్యేక రాజ్యాలుగా కొనసాగుతున్న సమయంలో,అప్పటి ఉప ప్రధానమంత్రి మరియు హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు తన దౌత్య చతురతతో సంస్థానాల విలీనానికి కృషి చేసి దేశ సమైక్యతకు బాటలు వేశారని ఆయన గుర్తుచేశారు. ఆ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని పేర్కొంటూ,ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో, నిజాయితీగా మరియు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రజలకుఅందుబాటులో ఉంటూ వారి సమస్యలపరిష్కారానికి కృషి చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు.దేశ సమైక్యత, ప్రజాస్వామ్య స్ఫూర్తి మరియు ప్రజాసేవ అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన సూచించారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత,పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ బెటాలియన్ ప్రతిష్టను మరింతపెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వెంకటరమణ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాజు,శ్రీనివాస్,లక్ష్మణ్ బెటాలియన్ వెల్ఫేర్ ఆఫీసర్,ఇతర అధికారులు,సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం





**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17:**

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,గద్వాల నియోజకవర్గంబిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం పార్టీ నాయకులతో కలిసి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు బాసు హనుమంతు నాయుడు జాతీయ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ..తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా పోరాటాల గడ్డ అని,ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమమైనా,కేసీఆర్ నాయకత్వంలో మలిదశ పోరాటమైనా, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా వీటన్నింటికీ బీజం పడింది తెలంగాణ సాయుధ పోరాటంతోనేనని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దామని పిలుపునిచ్చారు. రైతాంగ పోరాటం నుంచి మొలుకొని 1969 తెలంగాణ ఉద్యమం,ఆ తర్వాత జరిగిన కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రజా స్వామిక తెలంగాణ ఉద్యమం అన్నింటినీ తెలంగాణచూసిందన్నారు.రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన అమరవీరులకు బీఆర్ఎస్ తరపున శిరసువంచి నివాళులర్పిస్తున్నాం’ అని పేరొన్నారు. తెలంగాణలో సంక్షేమ రాజ్యం రావాలని పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో గద్వాలకు చెందిన నాయకులు కూడా ఉన్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట్రాములు,మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి,జి.రాఘవేంద్ర రెడ్డి,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్,చంటన్న, జగదీష్,దుబన్న,గువ్వల గోపాల్, నరసింహులు,మోహన్ యాదవ్,కమ్మరి సునీత రాము,లత రామకృష్ణ,అల్లపాడు ప్రతాప్,సి.కె.రంగన్న,బీచుపల్లి,రాజారెడ్డి,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,వెంకటేష్ నాయుడు,బి.లక్ష్మారెడ్డి,ముని రెడ్డి,అంజి,ముని మౌర్య, గోపాల్ రెడ్డి,మాలిక్,రజిని బాబు,ప్రభాకర్, అరవిందు, రాము,తిమ్మప్ప,రాముడు,యుగంధర్,రాము,నరసింహులు,గోపి,వెంకటేష్,ఆంజనేయులు,రవి, పరశురాముడు, చాకలి శ్రీనివాసులు,రంగస్వామి,వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేటను ప్లాస్టిక్ రహితంగా మార్చాలి

## - స్వచ్ఛతతోనే ఆరోగ్యకర సమాజం

## - పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకం




**రేవల్లి, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో ‘స్వచ్ఛత హి సేవా2026’ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఎస్.అరవింద్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అరవింద్‌కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇళ్లతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి, శానిటరీ, హానికర చెత్తను వేర్వేరుగా విభజించి పంచాయతీ వాహనాలకు అందించాలని కోరారు. స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సర్పంచ్ రేవతి సురేష్‌గౌడ్ మాట్లాడుతూ.. కేశంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంతోపాటు ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్తలు చింతచెట్టు కళావతి, చెన్నమ్మ, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ కమిషనర్ అశోక్ రెడ్డి

**ఆలంపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంజుల ధర్మ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ చారిత్రక రోజుకు తెలంగాణ ప్రజల జీవితాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




# రైతులకు సాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులతో చర్చించిన

## ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు

అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో ,ఇరిగేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్ .ఈ తో రైతులతో కలిసి సమావేశమై నియోజకవర్గంలోని సాగునీటి సమస్యలపై చర్చించారు.అనంతరం ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు మాట్లాడుతూ జూరాల మెయిన్ కెనాల్‌తో పాటు నెట్టెంపాడు 100, 106 ప్యాకేజీల పరిధిలోని రైతులకు ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు, సాగు చేయనున్న పంటలకు అవసరమైన మేరకు నీటిని అందించాలని జిల్లా కలెక్టర్ తో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఆయన అన్నారు. అదేవిధంగా రైతులు వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు తిరిగి పొందడంతో పాటు పంటల ద్వారా లాభాలు పొందేలా సకాలంలో పంటలకు అవసరమైన సాగునీరు అందించాలని అధికారులకు సూచించారు. రైతుల సాగునీటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఎమ్మెల్యే విజయుడు వెంట రైతులు, ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రాల లింక్ నుండి తక్షణమే RDS కెనాల్ నీళ్లు వదులాలి

**- బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి**

## లింక్ కెనాల్ దగ్గర బీజేపీ ధర్నా

**ఆలంపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జూరాల నుంచి ఆర్డిఎస్ డిస్ట్రిబ్యూటర్ 31 దగ్గర కలపడం జరిగింది ప్రభుత్వము నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు గతంలో ఉన్నటువంటి బి.ఆర్.ఎస్ గాని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ గాని ఈ యొక్క రైతులను వల్ల ఇప్పటివరకు నీళ్లు రావడం లేదు ఎందుకంటే ఈ సంవత్సరం మీ అందరి చూస్తున్నారు పెద్ద ఎత్తున ఎల్ నినో ద్వారా లోటు వర్షపాతం రావడం జరిగింది ఆర్ డి ఎస్ శాశ్వత పరిష్కారం కోసం పలుమార్లు పలు రకాల రైతులు ఉద్యమం చేస్తే కూడా రాష్ట్ర ప్రభుత్వం కనీసం నిమ్మకి నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తుంది వెంటనే జూరాల లింకు కలిపి చివరి ఆయకట్టఊ31 నుండి ఊ40 వరకు 24 వేల ఎకరాలకు రైతులకు నీళ్లు వస్తాయి మరి రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుంది గతంలో టిఆర్ఎస్ గాని ఇప్పుడు కాంగ్రెస్ గాని కనీసం పట్టించుకోవడం లేదు వాళ్ళు కొత్త ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టులు అంటున్నారు కానీ పాత ప్రాజెక్టులో పరిస్థితి ఏంది 1945లో ప్రారంభమైంది అంటే దాదాపు స్వాతంత్రం రాకముందే ప్రారంభమైతే ఇప్పటివరకు 87500 ఎకరాలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదు ఈ ఉమ్మడి జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎలాంటి హామీలు నెరవేర్చలేదు మరి ఒకసారి రేవంత్ రెడ్డి ని సూటిగాడుతున్నాం మీరు సిందనూర్ దగ్గర మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ధర్నా చేస్తే మీరు వచ్చి కెసిఆర్ దుర్మార్గుడు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తానే అబద్ధపు ప్రచారంతో ఓట్లు దండుకున్నారు అలంపూర్ నియోజకవర్గ ప్రజల ఆలోచించాలి కచ్చితంగా రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారు ఆర్డీఎస్ చివరి ఆయకట్టు వరకు నీళ్లు వచ్చేవరకు భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున పార్టీ రైతుల పక్షాన పోరాడుతుంది అని అన్నారు ఈకార్యక్రమం లో సంజీవరెడ్డి నాగేశ్వర్ రెడ్డి మురళీకృష్ణ పిడుగు వెంకటేష్ పృథ్వీరాజ్ సింగ్ అంజి లక్ష్మీనారాయణ తిమ్మప్ప వీరేష్ శివకృష్ణ వికాస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు





# మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన వడ్డేపల్లి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ

**ఆలంపూర్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని శాంతినగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులు , వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ మంజుల ధర్మ , మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి మరియు ఎస్ఐ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని కాపాడుకోవాలని సూచించారు. క్రీడా పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థికి తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**( పాఠశాల సమస్యలపై స్పందన -)**

ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలోకి గూగు వస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వడ్డేపల్లి శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన సమస్యను అతి త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు అజయ్ కుమార్, కౌన్సిలర్ విజయభాస్కర్, తిమ్మప్ప, మహేష్, నాగరాజు, చాంద్ బాషా, పైపాడు కొండల్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






# శ్రమ,నైపుణ్యం,సృజనాత్మకతకు సమాజంలో గౌరవం కల్పించాలి:ఏపీ జితేందర్ రెడ్డి - చేతివృత్తిదారులకు విశ్వకర్మ ప్రతీక

**గద్వాల సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

శిల్పులు,చేతివృత్తిదారులు,కార్మికులు, వివిధ వృత్తుల్లో నైపుణ్యంతో పనిచేస్తున్న వారందరికీ భగవాన్ విశ్వకర్మ ప్రతీకగా నిలుస్తారని న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి,ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు.భగవాన్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీ ఆవరణలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ఏపీ జితేందర్ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు,అధికారులు,విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు.అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రమ,నైపుణ్యం,సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి సేవలందిస్తున్న శిల్పులు, చేతివృత్తిదారులు,కార్మికుల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. భారతదేశంలో తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ చేతివృత్తులు దేశ సాంస్కృతిక వారసత్వంలో ముఖ్యమైన భాగమని తెలిపారు.వడ్రంగులు,కమ్మర్లు,స్వర్ణకారులు,చేనేత కళాకారులు,కుమ్మరులు,శిల్పులు, మేస్త్రీలు,చెప్పుల తయారీదారులు తదితర వృత్తులపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని చెప్పారు.సంప్రదాయ వృత్తులను పరిరక్షించడంతో పాటు వాటిలో నైపుణ్యాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రోత్సాహం అవసరమన్నారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ శ్రమకు,నైపుణ్యానికి, వృత్తిపట్ల అంకితభావానికి గౌరవం ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,గొర్రెలు,మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత, వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు,గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి,కలెక్టరేట్ ఏవో మంజుల,విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య విలువలను కాపాడటమే తెలంగాణ వీరులకు నిజమైన నివాళి

## - తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17:**

జోగులాంబ గద్వాల జిల్లా డిసిసి కార్యవర్గ సభ్యులు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజని,తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసిసి జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఆదేశానుసారం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీసీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ విమోచన ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల స్వేచ్ఛ,హక్కులు,ప్రజాస్వామ్య విలువల కోసం ఎంతోమంది వీరులు పోరాడారని తెలిపారు.వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, ప్రజల హక్కుల కోసం నిరంతరం పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీలు శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, నర్సిరెడ్డి,మధు నాయుడు,నరేందర్,ఎండి.మోయిన్,వీరేష్, దర్శల్లి ఆంజనేయులు, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు కొండల్, రాఘవేంద్ర గౌడ్,ములింటి నరసింహ,ఉప్పేరు రవి తదితరులు పాల్గొన్నారు.




# నేడు గద్వాల గడ్డపై బిసి సింహ గర్జన

## - 42% బీసీ రిజర్వేషన్ కోసం ధర్నా,దీక్ష

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17**



:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు చట్టసభల్లో కేంద్ర ప్రభుత్వం బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌తో గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు ధర్నా దీక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 18వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటలకు గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి వి.హనుమంతరావు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం మరియు అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణలో రాజకీయ,సామాజిక స్థాయిలో డిమాండ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ధర్నా, దీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను శాసనసభలో ఆమోదించిన విషయం తెలిసిందే.ఈ కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ కమిటీ సభ్యులు,మున్సిపల్, మార్కెట్ యార్డు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, సర్పంచులు,కౌన్సిలర్లు, బీసీ కుల సంఘాల నాయకులు,మండల మరియు పట్టణ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎల్ఐసి ఆఫీస్ లో హిందీ, ఇంగ్లీష్ స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17:**



సెంట్రల్ ఆఫీస్ బాంబే నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా గద్వాల బ్రాంచ్ లో హిందీలో మరియు ఇంగ్లీషులో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది . ఇట్టి ప్రతిజ్ఞను ఇంగ్లీషులో అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్అయినటువంటి.దివాకర్ హిందీలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అయినటువంటి సత్యనారాయణ చదివి వినిపించడం జరిగినది.స్వచ్ఛ భారత్ఒక అడుగు పరిశుభ్రత వైపు స్వచ్ఛతా ప్రతిజ్ఞ మహాత్మా గాంధీ స్వతంత్ర భారతదేశం మాత్రమే కాకుండా, పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కన్నారు.మహాత్మా గాంధీ మాతృభూమి అయిన భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు.ఇప్పుడ ు దేశాన్ని శుభ్రంగా ఉంచడం ద్వారా మాతృభూమికి సేవ చేయడం మన కర్తవ్యం.పరిశుభ్రత పట్ల నిబద్ధతతో ఉంటానని, దాని కోసం సమయాన్ని కేటాయిస్తానని మేము ప్రతిజ్ఞ చేయిస్తున్నాము అని ఏవోలు తెలిపారు.మేము సంవత్సరానికి 100 గంటలు,అంటే వారానికి రెండు గంటలు,పరిశుభ్రత కోసం స్వచ్ఛందంగా పని చేయడానికి కేటాయిస్తాము.మేము చెత్తవెయ్యము,ఇతరులనువేయనీయము.నాతో మా కుటుంబంతో మా ప్రాంతంతో మా గ్రామంతో మరియు మా కార్యాలయంలో పరిశుభ్రత కోసం మా ప్రయత్నాన్ని ప్రారంభిస్తాము.ప్రపంచంలో పరిశుభ్రంగా కనిపించే దేశాలు అలా ఉండటానికి కారణం వాటి పౌరులు చెత్త వేయకపోవడం, వేయనివ్వకపోవడమే అని మేము నమ్ముతున్నాము ఈ దృఢ నమ్మకంతో, మేము స్వచ్ఛ భారత్ మిషన్ సందేశాన్ని గ్రామాలలో మరియు పట్టణాలలో వ్యాప్తి చేస్తాము.నేడు మేము తీసుకుంటున్న ఈ ప్రతిజ్ఞను మరో 100 మంది తీసుకునేలా ప్రోత్సహిస్తాము.వారు కూడా పరిశుభ్రత కోసం 100 గంటలు కేటాయించేలా కృషి చేస్తాము.పరిశుభ్రత వైపు మేము వేసే ప్రతి అడుగు మా దేశాన్ని పరిశుభ్రంగా మార్చడానికి సహాయపడుతుందని మేము నమ్మకంగా ఉన్నాము.ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్,బ్రాంచ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు,క్లాస్ త్రీ ఉద్యోగస్తులు మరియు ఏజెంట్ మిత్రులు అత్యధికంగా పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలి

**కృష్ణా సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ పోలీస్ అధికారులను ఆదేశించారు.కృష్ణ మండల పరిధిలోని కృష్ణా నది వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం నిర్వహించే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీస్ పోలీస్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నది వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేసి, నిరంతరం ప్రజలకు భద్రతా సూచనలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కృష్ణా నది వద్ద నీటి ప్రవాహం, లోతు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని గజ ఈతగాళ్లు, బోట్లు, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఫైర్ సిబ్బంది, ఎలక్ట్రికల్ శాఖ అధికారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.గణేష్ విగ్రహాలు నిమజ్జన ప్రదేశానికి చేరుకునే సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్, బారికేడింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భారీ విగ్రహాలు పెద్ద సంఖ్యలో కృష్ణా నది వరకు వచ్చే అవకాశం ఉన్నందున, ఆయా మార్గాల్లో క్షేత్రస్థాయిలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.“ఒక నిండు ప్రాణం ఎంతో విలువైనది. నిమజ్జనం సందర్భంగా చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి అపశృతి జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి” అని ఎస్పీ సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు కూడా పోలీసు అధికారులు సూచించే భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నది లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కోరారు.నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా రిసోర్స్‌లు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద గణేష్ విగ్రహాలు కృష్ణా నది వద్దకు వచ్చే అవకాశం ఉన్నందున, నిమజ్జన మార్గాలు, నది పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ పాయింట్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు.గణేష్ నిమజ్జనం శాంతియుతంగా, భక్తి భావంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సురక్షితంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపడుతుందని ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు మహేష్ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్ ఆర్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐ లు ఎస్ ఏం నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, లోకల్ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు కీలకం.. బిఎల్ఏ-2లు అప్రమత్తంగా పనిచేయాలి

### - సర్ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, సెప్టెంబరు 17:**

ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రత్యేక సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ-2) కీలక బాధ్యత పోషించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని ఆర్జీ గార్డెన్స్‌లో బిఎల్ఏ-2లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ బూత్ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలన్నారు. ఓటరు నమోదు, వివరాల సవరణలో చిన్నపాటి తప్పిదాలకు కూడా అవకాశం ఇవ్వొద్దని సూచించారు. పేరు, చిరునామా తదితర వివరాల్లో లోపాలుంటే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సకాలంలో సరిచేయించాలన్నారు. వివరాల పరిశీలనకు సంబంధించి కొంతమంది ఓటర్లకు నోటీసులు అందుతున్న నేపథ్యంలో, వాటిని నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పత్రాలు సమర్పించేలా అవగాహన కల్పించాలని బిఎల్ఏ-2లకు సూచించారు. ప్రతి బూత్‌లో బిఎల్ఏ-2లు క్రియాశీలకంగా పనిచేయాలని, సక్రమంగా విధులు నిర్వహించని వారి స్థానంలో అవసరమైన చోట కొత్తవారిని నియమించే చర్యలు చేపడతామని తెలిపారు. శిక్షకులు మల్లేష్ యాదవ్, శత్రురావు దృశ్య మాధ్యమం ద్వారా సర్ ప్రక్రియ, ఓటర్ల వివరాల పరిశీలన, తప్పుల సవరణ, అర్హులైన ఓటర్ల నమోదుకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# విశ్వకర్మలకు అండగా ఉంటా

## - విశ్వకర్మల అభివృద్ధికి పూర్తి సహకారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, సెప్టెంబరు 17 (ప్రజాజ్యోతి):**

విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని విశ్వకర్మలకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల వృత్తి నైపుణ్యాలు, సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. వారి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు విశ్వకర్మలను శాలువాలతో సత్కరించారు. ఆలయ నిర్వాహకులు, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్.ఎల్.ఎన్. మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ శారద బ్రహ్మచారి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17ను ఏకపక్షంగా చూడొద్దు తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను గుర్తించాలి

**గద్వాల ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17:**

తెలంగాణ ప్రజా ఫ్రంట్ సెప్టెంబర్ 17ను కేవలం హైదరాబాద్ విమోచన దినంగా కాకుండా తెలంగాణ రైతాంగ, కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను కూడా గుర్తించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్ అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగం చేసిన పోరాటాన్ని విస్మరించరాదన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.ఖ



# విజయవంతమైన హజ్ యాత్రికుల మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్

## -మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రియ పర్యవేక్షణలో టెస్టులు

## -19 మంది యాత్రికులకు స్క్రీనింగ్ టెస్ట్ లు

## -జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళు తున్న యాత్రికుల కోసం జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్ విజయవంతం అయినట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ సుప్రియ పర్యవేక్షణలో వైద్యులు స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. సుప్రియ మాట్లాడుతూ పవిత్రమైన హజ్ యాత్ర కు వెళ్తున్న వారందరికి శుభాకాంక్షలు తెలుపు తున్నానని, హజ్ యాత్రికులు తమ ఆరోగ్యంపై పట్ల శ్రద్ధ పెట్టి తమ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని,అందరి కోసం ప్రార్థించాలని కోరారు. ఆర్.ఎం.ఓ డా.అజీమ్ మాట్లాడుతూ హజ్ యాత్రలో తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉంచుతూ ప్రతిరోజు వ్యాయామం చేస్తుండాలని,ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.నేటి శిబిరంలో జిల్లాలోని అచ్చంపేట,కొల్లాపూర్ కల్వకుర్తి,నాగర్ కర్నూల్ నియోజకవర్గాలకు చెందిన హజ్ యాత్రికులు 19 మందికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడం జరిగిందన్నారు.డాక్టర్.అజీమ్,డాక్టర్.అవినాష్,వైద్య సిబ్బంది స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు.శిబిరంలో హజ్ సొసైటీ కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం,ఉపాధ్యక్షుడు అబ్దుల్ హాక్,మహమ్మద్ ముస్తాఖ్ అహ్మద్,సహాయ కార్యదర్శి హాఫీజ్ మహబూబ్ అలీ,సహాయ కార్యదర్శి మహమ్మద్ శు కూర్,ట్రెజరర్



మౌలాపిరా,సభ్యులు షంషీర్ ఖాన్, యూసుఫ్ గీలిమి,వకీల్ హుస్సామి,సయ్యద్ తా హెరుద్దీన్,మహమ్మద్ పాషా, మహమ్మద్ ఏజాజ్ నక్షబంది,మహమ్మద్ సలీం,మహమ్మద్ నయీమ్, మొహమ్మద్ నియామతుల్లా షరీఫ్,ప్రచార కార్య దర్శి నూరుల్ హాఖ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా.. మోదీ జన్మదిన వేడుకలు వైభవంగా

## గండీడ్‌లో జాతీయ పతాకావిష్కరణ, భారీ బైక్ ర్యాలీ.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**గండీడ్:**



గండీడ్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేశభక్తి, సేవా కార్యక్రమాలు చేపట్టారు.సల్కర్‌పేట్‌లోని గండీడ్ మండల బీజేపీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు కె. విజయ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీరులకు ఘన నివాళులర్పించారు.అక్కడి నుంచి రంగారెడ్డిపల్లి చేరుకుని, కొమ్మిరెడ్డిపల్లి మీదుగా గండీడ్ మండల కేంద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు చేతబూని, భారత మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం గండీడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా మోదీ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రను, పోరాట వీరుల త్యాగాలను స్మరించుకునే ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. దేశభక్తి, సేవా భావాలను ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఏపీ రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ కొమిరి లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శులు మల్కయ్య, రాజు, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు రఘు, మండల కోశాధికారి శ్రీనివాస్, దీజేపీ అధ్యక్షులు యాదగిరి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు సంతోష్, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్యతో పాటు మండల పదాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన అభివృద్ధి, సంక్షేమంతో

## - నాగర్ కర్నూల్ జిల్లాను ముందుకు తీసుకెళ్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు

## - ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పారదర్శకమైన, సంక్షేమంతో కూడిన ప్రజా పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగానే నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాగర్‌కర్నూలు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హాజరయ్యి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పతాకావిష్కరణకు ముందు తెలంగాణ తల్లి, జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యఅతిథి సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ప్రజల సుదీర్ఘ పోరాటం, ఉద్యమకారుల త్యాగాలు ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించడం ద్వారా అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో మహనీయులు, ఉద్యమకారులు, అమరవీరులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందని సిరిసిల్ల రాజయ్య అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిపిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సిరిసిల్ల రాజయ్య సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు ప్రయోజనం అందించడం వంటి అంశాల్లో ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని, ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరినప్పుడే ప్రజా పాలనకు సార్థకత చేకూరుతుందని, నాగర్‌కర్నూలు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,జిల్లా ఎస్పీ లు చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రజా సంక్షేమం, జిల్లాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న అధికార యంత్రాంగానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని, అదే విధంగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలకపల్లి కేకే రెడ్డి ఉన్నత



పాఠశాల, తూడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంట్లవెల్లి కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శనలు నిర్వహించగా, వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ఆహుతులుఅభినందించారు. ప్రత్యేకంగా విద్యార్థులతో ముఖ్యఅతిథి కలెక్టర్ విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, డిఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

## - సబ్‌ప్లాన్ నిధులు నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించాలి : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నిబంధనల ప్రకారం నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించాలని, ఇతర అవసరాలకు మళ్లించరాదని స్పష్టం చేశారు. గురువారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, సంక్షేమ పథకాలు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ నిబంధనల అమలు తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

### రోస్టర్, రిజర్వేషన్ల అమలుపై స్పష్టమైన ఆదేశాలు

ప్రతి ప్రభుత్వ శాఖలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని చైర్మన్ సూచించారు. నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉంటే వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి నియామకాలు చేపట్టాలని ఆదేశించారు.

### సంక్షేమ మౌలిక వసతులకు ప్రాధాన్యం

ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పిఎంఏ జె ఎ వై పథకం కింద పేద ఎస్సీ కుటుంబాలకు భూమి కొనుగోలు చేసి అందించిన భూముల్లో బోర్లు, పంపుసెట్లు, విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను ఎంపీడీవోల ద్వారా ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి వెంటనే పంపించాలని ఆదేశించారు.

### సివిల్ రైట్స్ డే సమావేశాలకు అధికారులు హాజరు కావాలి

సివిల్ రైట్స్ డే సమావేశాలకు తహసీల్దార్లు, పోలీస్ శాఖకు చెందిన సంబంధిత ఎస్ఐలు తప్పనిసరిగా హాజరయ్యేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. ఉన్నతాధికారులు గైర్హాజరై వారి స్థానంలో కింది స్థాయి సిబ్బందిని పంపడం వల్ల సమావేశాల ఉద్దేశం నెరవేరదన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను కేవలం ఎస్సీ కాలనీలు, తండాలకే పరిమితం చేయకుండా గ్రామంలోని అందరికీ అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నిర్వహించి ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణ, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

### పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరించాలి

పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీని చైర్మన్ కోరారు. ఫిర్యాదుదారులను కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా విని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 22 కేసులు నమోదయ్యాయని అధికారులు కమిషన్‌కు వివరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

విదేశీ విద్యా పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, అంతర్‌కుల వివాహ ప్రోత్సాహకం, భూమి కొనుగోలు పథకం తదితర సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. అట్రాసిటీ కేసుల పరిహారం, అంతర్‌కుల వివాహ ప్రోత్సాహకం, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తదితర పథకాలలో జిల్లాకు అవసరమైన నిధులు, పెండింగ్ అంశాల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. సెప్టెంబర్ 22న ముఖ్యమంత్రితో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీవీఎంసీ







సభ్యులు కూడా పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. అట్రాసిటీ కేసుల గణాంకాలు, పెండింగ్ పరిహారం, పోక్సో కేసుల వివరాలను ప్రామాణికంగా అందించాలని కోరారు. వైద్య విద్యలో నకిలీ ధ్రువపత్రాలు, కేటగిరీ మార్పులపై విచారణ, అట్రాసిటీ కేసుల్లో బాధిత కుటుంబాలకు సహాయం, ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణ సహాయం పెంపు, సబ్‌ప్లాన్ నిధుల సమర్థ వినియోగం వంటి అంశాలను ప్రస్తావించారు. అనంతరం సమావేశానికి హాజరైన పిటిషనర్ల నుంచి కమిషన్ చైర్మన్ వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ దరావత్ జానకి, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో నిర్మల, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీతతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్/అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, పిటిషనర్లు పాల్గొన్నారు.

# తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక

## - మద్దెలబండ పెద్దతండాలో కేసీఆర్‌కు ఘనంగా పాలాభిషేకం

**మల్దకల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన ప్రజలకు స్థానిక పాలనలో మరింత ప్రాధాన్యత కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మల్దకల్ మండలం మద్యలబండ పెద్దతండా గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం నిర్వహించారు.గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాస్ హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల బీఆర్ఎస్ నాయకుడు డి. శేఖర్ నాయుడు మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా గిరిజనులు కోరుకుంటున్న తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలనే కలను కేసీఆర్ ప్రభుత్వం సాకారం చేసిందన్నారు.తండాలకు ప్రత్యేక స్థానిక పాలనా వ్యవస్థ అందుబాటులోకి రావడం ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడిందని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునే అవకాశం కల్పించడంలో గ్రామ పంచాయతీల ఏర్పాటు కీలకమైన అడుగు అని అన్నారు.తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడం ద్వారా స్థానిక నాయకత్వానికి,ప్రజల భాగస్వామ్యానికి మరిన్ని అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు.ఈ నిర్ణయం గిరిజనుల ఆత్మగౌరవానికి, స్థానిక భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇచ్చిన చర్యగా బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ గ్రామీణ పరిపాలనలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ఒక ముఖ్యమైన మార్పుగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో రాములు నాయక్,చెగిన నాయక్,ఉమేష్ నాయక్,చంద్రమ్మ,దేవుళ్ల నాయక్,లక్ష్మన్న, వీరేష్ గౌడ్,మునెప్ప,హరి నారాయణతో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల రిజర్వేషన్ల పెంపు చారిత్రక నిర్ణయం

## - తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**



గిరిజనుల రిజర్వేషన్లను పెంచడం, తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల ఆత్మగౌరవానికి గౌరవం కల్పించారని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలం పెద్దతండాలో గిరిజనుల రిజర్వేషన్ల పెంపు నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండావాసులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ గిరిజనుల తరపున కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాల అభివృద్ధికి పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనుల దశాబ్దాల డిమాండ్‌ను నెరవేర్చారని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలుగా ఏర్పాటైన తర్వాత తండాల్లో మౌలిక వసతులు మెరుగుపడి రూపురేఖలు మారాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గిరిజన ప్రాంతాలకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు. గిరిజన రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం ద్వారా వారి అభ్యున్నతికి బాటలు వేశారని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడుదిన్నెలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

## - జెండాను ఆవిష్కరించిన ఉప సర్పంచ్ రమేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 17:**





జోగులంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం జిల్లేడుదీన్నే గ్రామంలో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఉప సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, భారతదేశంలో 1948 ఆగస్టు17ముందు మనకు 5 సంస్థానాలు ఉన్నాయి.అందులో హైదరాబాద్ ఒకటి స్వతంత్రం రాకముందు హైదరాబాద్ సంస్థానం నిజం పరిపాలల్లో ఉండేది హైదరాబాద్ మీద సర్వాకులు నిజం చేతిలో ఉన్నాయి రజకుల అనే వ్యక్తులు నిజం కు సపరేట్ సైనికులుగా ఉండి తెలంగాణలో ఉండే ప్రజలను హింసించి చదరగొట్టి అలాంటి రజాకార్ల వ్యవస్థ నుండి నిజం పరిపాలన నుండి విముక్తి కలిగించే దినం ఈ సెప్టెంబర్ 17అని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వార్డు మెంబర్ సూరి, వెంకటరామిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ స్ఫూర్తితో అఖండ భారతావని అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## - మల్దకల్‌లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**మల్దకల్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):**



మల్దకల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయాల వద్ద గురువారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.తహసీల్దార్ ఝాన్సీరాణి తహసీల్దార్ కార్యాలయం వద్ద, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించినప్పటికీ,అప్పటి నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం 1948 సెప్టెంబర్ 17న భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. భారత తొలి ఉప ప్రధాని,ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో చేపట్టిన 'ఆపరేషన్ పోలో' అనంతరం హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం జరిగిందని తెలిపారు.అప్పటి నుంచి ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తమ హక్కులను పొందుతూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.నేటి విద్యార్థులు ప్రజాస్వామ్య పాలనలో తమ హక్కులను సద్వినియోగం చేసుకుంటూ,సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో అఖండ భారతావని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కరీం,జీపీఓలు రంగన్న,మాభాష,శ్రీనివాసులు,రఘుపతి,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**చిన్నంబావి, సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)**



విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈఓ పీఆర్ రాజేందర్‌రావు అన్నారు. 2024 డీఎస్సీ ద్వారా నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు డీఎస్సీ2008 ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.నూతన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ఆత్మీయంగా సత్కరించారు.కార్యక్రమానికి ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతన ఉపాధ్యాయులను స్వాగతిస్తూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని వక్తలు సూచించారు.ఎంఈఓ రాజేందర్‌రావు మాట్లాడుతూ పాఠ్యాంశాల బోధనతోపాటు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి బలాలు, బలహీనతలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఎంపీడీఓ ఆదర్శ్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధే విద్యా వ్యవస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సానుకూల పాఠశాల వాతావరణం కల్పించి, విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.బాధ్యత పెంచే సన్మానం డీఎస్సీ2008 ఉపాధ్యాయుల తరఫున అనుకలి శివరాముడు మాట్లాడుతూ, కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యాభివృద్ధితోపాటు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలని కోరారు. ఈ సన్మానం నూతన ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపడంతోపాటు వారి బాధ్యతను మరింత పెంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంలు రమణమ్మ, విజయవర్ధిని, ఎస్ఏ స్వామి పాల్గొన్నారు. శివరాముడు, శివశంకర్, గణేష్, కరుణాకర్ సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు మధు, అనుష, యాదయ్య, రాఘవేంద్ర, శిరీష, సాయికుమారి, రవి, గౌతమ్, రాజు, నెహ్రూ, లోకనాథ్, గాయత్రి, వనిత, వెంకటేశ్వర్లు, రామస్వామి, పార్వతి, ప్రదీప్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానం వేలం పాట -మద్దిమడుగు దేవాలయం యొక్క టెండర్లు తలనీలాలు, కొబ్బరికాయలు,కొబ్బరి చిప్పల వేలం

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



గురువారం అసిస్టెంట్ కమిషనర్ ఆఫీస్ మహబూబ్ నగర్.నందు వేలం కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు, తలనీలాలు వేలంపాట నిర్వహించగా. ఇట్టి వేలంలో, తలనీలాలు.రూ "లు, 1, 30,05000./- అక్షరాల ఒక కోటి ముప్పై లక్షల ఐదు వేల రూపాయలకు. ఇండియన్ హేర్ ఎంట్టర్ ప్రైజస్. ప్రకాశం జిల్లా వారు . కొబ్బరి కాయలు. 55,01116,/- యాభై ఐదు లక్షల ఒక వేయి ఒకవంద పదహారు. రూపాయలకు అరుణ్ కుమార్. మహబూబ్ నగర్ కి . కొబ్బరి చిప్పలు. 13,55,555./-పదమూడు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు.వా. సిదార్థ్. వేములవాడ. వారు, దక్కించు కున్నారు. ఇట్టి వేలం పాటలో. ఇన్ స్పెక్టర్. ఎ. మదన్ కుమార్. .జూ, దీ. రంగా చారి. చైర్మన్ ఐ. రాములు నాయక్. కమిటీ నంబర్. కొయ్యల వెంకటయ్య . దేవాలయ సిబ్బంది జూ. పరంధామ్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్, ఎ. విశ్వేశ్వర్ రెడ్డి జూ. అజయ్, కోటయ్య, చందు నాయక్. వేలంపాట దారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో జేపీఎన్‌సీఈలో గణేష్ నిమజ్జనం

## జబర్దస్త్ బృందం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా నిమజ్జన వేడుకలు

**మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల (జేపీఎన్‌సీఈ)లో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కళాశాల చైర్మన్ కె.ఎస్. రవికుమార్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం కోసం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. పర్యావరణానికి హాని కలగకుండా భక్తిశ్రద్ధలతో పండుగలను నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. జబర్దస్త్ బృందానికి చెందిన దేవరాజ్, గడ్డం నవీన్, అభిరామ్, వినోద్ తమ ప్రత్యేక ప్రదర్శనలతో విద్యార్థులను, ప్రేక్షకులను ఉత్సాహపరిచారు.అనంతరం కళాశాల సమీపంలోని చెరువులో గణేష్ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది "గణపతి బప్పా మోరియా" అంటూ ఉత్సాహంగా నినాదాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి వి. వెంకట రామారావు, కళాశాల ప్రధానాచార్యులు డా. పి. కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యులు డా. వి.ఈ. చంద్రశేఖర్, పరీక్షల నియంత్రణాధికారి కె. సందీప్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.






# "ప్రజా పాలనకు ప్రజలే కేంద్రబిందువు.. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం"

## - నిజాం పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు చారిత్రక పరివర్తన
## - ప్రజా పాలనలో పారదర్శకత, సామాజిక న్యాయం, సమాన అవకాశాలే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి జూపల్లి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

నిజాం రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక రోజును పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలనలో పారదర్శకత, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

**సంక్షేమ పథకాల అమలుపై గణాంకాలు:**

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు సుమారు 3.81 కోట్ల మంది మహిళలు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని వినియోగించుకోగా, రూ.185.60 కోట్ల మేర ప్రయోజనం చేకూరిందని మంత్రి తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1,27,056 మంది వినియోగదారులకు 4.13 లక్షల సిలిండర్లు అందించి రూ.11.35 కోట్ల సబ్సిడీ అందించినట్లు చెప్పారు.గృహజ్యోతి పథకం కింద 1,37,046 జీరో విద్యుత్ బిల్లులు జారీ చేసి రూ.107.77 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీలో చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచగా, జిల్లాలో 50,314 మంది లబ్ధిదారులకు చికిత్స అందించేందుకు రూ.145.79 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో 10,232 ఇళ్లకు రూ.511.60 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా, 9,208 ఇళ్ల పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. పూర్తయిన ఇళ్లకు సంబంధించి రూ.240.97 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

**రైతు సంక్షేమానికి ప్రాధాన్యం:**

రైతుభరోసా కింద జిల్లాలో 2,12,153 మంది రైతులకు రూ.818.22 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు మంత్రి తెలిపారు. పంట రుణమాఫీ కింద 76,385 మంది రైతులకు రూ.597.05 కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. రైతుబీమా కింద ప్రమాదవశాత్తు మరణించిన 1,855 మంది రైతుల నామినీలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.92.75 కోట్లు అందించినట్లు తెలిపారు.

**విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులపై దృష్టి:**

జిల్లాలో 642 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద పనులు చేపట్టి 585 పాఠశాలల్లో పూర్తి చేసినట్లు తెలిపారు. 76 పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రయోగశాలలు ప్రారంభించామని చెప్పారు. పెద్దయిపల్లిలో నవోదయ విద్యాలయం మంజూరైందని, పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయ కళాశాలలు, ఐఐటీ మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక సివిల్ ఆసుపత్రి, 129 ఆరోగ్య ఉపకేంద్రాలు పనిచేస్తున్నాయని వివరించారు.

**భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి:**



ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని అమలు చేస్తూ భూ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, ఆస్తుల బదిలీల్లో పారదర్శకత, జవాబుదారీతనం, వేగవంతమైన సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రెవెన్యూ సదస్సుల ద్వారా 6,545 అర్జీలను, సాదాబైనామా దరఖాస్తుల్లో 3,840 దరఖాస్తులను పరిష్కరించినట్లు చెప్పారు. కోయిల్‌సాగర్, మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం అవసరమైన 12,370 ఎకరాల భూమిలో ఇప్పటివరకు 11,150 ఎకరాల భూ సేకరణ పూర్తయినట్లు తెలిపారు.

**మహిళలు, స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం:**

జిల్లాలో 12,069 స్వయం సహాయక సంఘాల్లో 1,22,180 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని మంత్రి తెలిపారు. 202627లో బ్యాంకు లింకేజీ కింద 1,541 సంఘాలకు రూ.177 కోట్ల రుణాలు మంజూరు కాగా, స్త్రీనిధి ద్వారా 468 సంఘాలకు రూ.12.38 కోట్ల రుణాలు అందించినట్లు వివరించారు.

**పర్యాటక, సాంస్కృతిక అభివృద్ధి:**

పిల్లలమర్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. కోయిల్‌సాగర్, పిల్లలమర్రి తదితర ప్రాంతాల్లో పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో 1,697 కిలోమీటర్ల పైప్‌లైన్ నెట్‌వర్క్‌తో 1,50,056 గృహాలకు సురక్షిత తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు, మీడియా ప్రతినిధుల సహకారం అవసరమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:**

ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి, నగర మేయర్ జి. మమత, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, అదనపు కలెక్టర్లు పి. మధుసూదన్ నాయక్, జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని తదితరులు పాల్గొన్నారు.